ముచ్చేవాలా

[కథ]

శ్రీ వాత్సవ

"ముచ్చేవాలా ఏ జీ? గంటక్రితం ఎంతో శ్రద్ధగా చెప్పులుకుట్టుతూ ప్రపంచాన్ని పక్కరిస్తూ మనయింటి సుమ్మనికి ఎదురుగా కూర్చునివున్నవాడు, ఇంతలో ఏమయ్యాడు? మన జోళ్లన్నీ బాగా కుట్టాడా? ఏమీ వాడికూడా ఇది ఎత్తుకుని పోలేదుకదా? మేకులూ అవీ బాగా వేశాడా? దళసరి చర్మంవేసి, మడమలకిందట్టం చేశాడా? వెధవ-జోళ్లమరామ్మతుకి అర్ధరూపాయ అడిగాడు? ఏంఘోరకలి? రెండు సిగరెట్టుపిట్లు వచ్చేవి? రెండుసార్లు బస్సు మీద రానూపోనూ ఆఫీసుకి వెళ్లిరా గలిగే వాళ్లం! అవును కరువుకాలం యుద్ధసమయం అన్నీ మండుకొని పోతూనేవున్నాయి, చర్మం ధర పెరిగిపోయింది. పాపం వాడికి మాత్రం కూలికిట్టవద్దూ? ఇంతకీ ఏమయ్యాడు చెప్పరే? చిత్రంగా వుంటే? గంటక్రితం ఈచెట్టుక్రింద సింహాసనాధిపత్యం చెలాయించినవీడు ఏమైపోయాడు?"

"ఏమీ కాలేదు, కూర్చోండి చెప్తాను. మన జోళ్లు వాడేమీ ఎత్తుకుని పోలేదు. నాలుగుజోళ్లూ అక్కడే వున్నాయి చూచుకోండి. అది మీబూట్సుజత, మడమలక్రిందా, ముందు పాదాలక్రిందా దళసరిపిళ్లలు వేసికుట్టాడు. కొద్దిసెలలవరకు దానికి చలనం ఉండదు. అది మీ వెడావులజోడు, మెనల్లో ముక్కలువేసికుట్టాడు. పాపం బాగానేవేశాడు. చూచుకోండి"

"ఫరవాలేదు లెండి. ఈరోజుల్లో ఇటువంటి జోడుకొంటే పనిరూపాయలపైన అవుతుంది. ఇప్పటికీ తోలుముక్కలువేసి కుట్టినట్లే యీరెట్లిల్ల నల్లకంకరకీ, తారురోడ్లకీ ఆనుకుంది. అక్కడ చెన్నపట్టణంలో పైకి లుమీద తిరిగేనాడిని కాబట్టి కొంచెం పనిలేనా కాని అంత యిబ్బంది లేకపోయేది. ఇక్కడ జోడులేకపోతే బయటికి రావడానికి వీలులేదనుకుంటాను"

"అవును. ఉత్తరాదివాళ్లు జోడు లేకుండా నడవడం నీచంగానూ అమంగళంగానూ చూస్తారు. కొందరికి అది మైలనూచన"

"అలాగా, జోడువేసుకోవడం మంచిదే కూడానూ. పాదరక్షలు—"

"మీకో రెండుజతలేనా? ఇంకా వున్నాయా?"

"ఇవే? చాలవూ? వీటికి పాలిష్ లేకుండా ఇపుడు మరామ్మతు చేయించాంకానూ?"

"బాగుంది లెండి"

"అర్ధరూపాయికి నష్టంలేదు- నాచి రెండు కాక, మీచి రెండుజోడులు బాగు చేశాడుగా"

"వాటిపని యెంతలెండి, ఈకాబూలీ జోడుకి మేకులు సరిచెయ్యడమే చాలు. లోపల మేకులు గ్రుచ్చుకుని చెప్పులోని రాయి చెవిలోనిజోరీకలాగ చంపుతూ వచ్చాయి."

"ఇపుడు సరిచేశాడా? తొడిగి చూడండి" బాగానే వుందనుకుంటాను.

"అసలు ప్రొద్దున్న తలుపుతియ్యగానే మాసినబట్టలూ, హుక్కా, వాడూ దెయ్యంలాగ కనపడ్డాడు. ఆచెట్టుక్రింద-ఆజోళ్లూ-తోళ్లూ అవిసేసుకుని చిక్కుతింగా" "పాపం మాడిన కడుతో ఆలాగ ఎండలో చస్తే రోజుకి ఒకరూపాయకళ్లనూడటం కష్టం- ఎవరిచ్చినా అర్హవా, అణాకంటె ఎక్కువ యియ్యరుకదా!"

"అంతే దాని రేటు-ముందువాడిని పిలిచాను-వినలేదు. హిందుస్థానీలో ఏమని పిలవాలో తెలియలేదు. అపుడు మీరు చెప్పారు-ఏమని?"

"ముచ్చావాలా అంటారు లెండి"

"అలాగపిలవగానే వచ్చాడు. తోళ్లువాడి ముందు పారవేశాను. చూడగానే 'పత్రా' అణా అడిగాడు వాడు. అంటే ఎంతా?"

"ఒకరూపాయ అణా"

"అబ్బ! ఏం ఘోరకలి-ఎంత ఆశా"

"దానికి వాడు కారణం చెప్పకున్నాడు- చర్మంధర నీరు ఏమరూపాయలనీ-తాను వేసే చర్మం చాలా మంచిరకానిదనీ"

"ఇంతకీ చర్మమాచిదే అంటారంటా?"

"సందేహం ఎందుకు?"

"అవును లెండి-బలంగానే వుంది యిప్పటికి?"

"మీజోళ్లు ఇస్తూవుంటే నాజోడుమాట జ్ఞాపకం వచ్చింది. ఇది కొని నెలరోజులు కాలేదు. "కాన్వాస్ చెప్పల్" అని యిచ్చాను. జత ●రుమ్మ్మ్ వలా—అపు డేవుంగరం ఊడిపోయింది. క్రిందచర్మం అరిగిపోయింది. పైన త్రాళ్లు తెగిపోయాయి—పచ్చడి అయి వూరుకుంది"

"అల్పంగానే వుంది ఈజోడు"

"నాడిని చూచేటప్పటికి మొన్న వారం న్యూఢిల్లీరోడ్డుమీద— బొటనవేళ్లమధ్య ఆ జోడుత్రాళ్లు నొక్కిపట్టి—ఈడ్చుకొంటూ ఆ సెక్రిటరియేటు మేడమెట్లమీద — కాలి వ్రేళ్లతో జోళ్లు మోస్తూ గడపిన కటికి ఘడియలు జ్ఞాపకంవచ్చాయి"

"నేను బాగు చేయించడం మంచిదే అయిందే! అన్నట్లు వీడి దుకాణం యివేళ పెట్టాడా? రోజూ పెట్టాడా?"

'రోజూ పెట్టునే వుంటాడు. నాపిల్ల తెలుపులు తీసేటప్పటికి ఎపుడు చూచినా వాడు ప్రత్యక్షం. ఆకలికళ్లతో నాకోటు కేసీ—నా గదికేసీ—తన దగ్గరికి వెళ్తే—నాకాలి జోళ్లకేసీ చూచేవాడు'

'జోడుపోయినా కాని బాగుచేయించలేదూ'

'బద్ధకం!— పెరటిచెట్టు చిత్తుపనికిరాదుగా'

'ఈనాటికి పనిలోపని నాజోళ్లతోపాటు మీజోళ్లు బాగుపడ్డాయి'

'లేకపోతే మూలపడవెయ్యడమే—అనిగో—ఆప్రాత పెట్టెలోంచా సది పాతజోళ్లు వరకు వున్నాయి'

'మనకంటే బద్ధకంగాని ఇక్కడ వాళ్లు ప్రాతవి బాగుచేయించుకుంటూనే వుంటారు తరచు'

'హుం! వాడికి చేతినిండా పనే! ప్రొద్దున్న పదిగంటలనించి చీకటిపడేవరకు అలాగ కుట్టూనే వుంటాడు జోళ్లు—'

'మరే! అక్కడ జనంకూడా చేరినట్టు కనబడింది.'

"వాడికి ఒకళ్లిద్దరు అసిస్టెంట్లుకూడా నూ-తాను పెద్దపనులు చేస్తూవుండే-మిగతా వాళ్లు చిన్నచిన్నవి కుట్టూవుంటారు—వాళ్లుగాక కుట్టించుకునే పాటకజనం చెట్టుక్రిందకి చేరుతూ వుంటారు."

"వాడి స్నేహవర్గం - వాడికి వుంటారు చూడండి - ఈవిధిలో బిచ్చమెత్తుకునే ఆర్రుడ్డివాడూ, రోడ్లుతుడిచే "జమేదార్"

"అదేమిటి? జమేదారెవడు"

"ఈదేశంలో పాకీపనివాళ్లకి గౌరవపదం"

"లెండి—ఇటువంటి వాళ్లంతా చేరుతూ వుంటారు, మనవాడి చుట్టునూ"

"చేరి—"

"మనలాగా పిచ్చాపాటీ చెప్పుకుంటూ లోకాభిరామాయణం తిరుగవేస్తారు".

"ఏమిటి వాడిదగ్గర ఆకర్షణ."

"అదిగో! ఆహుక్కా—వాడు కొంచెం పిల్చి మరో జోడు కుట్టూవుంటే—మిగతా వాళ్లు తలకొక దమ్మా పీలుస్తారు".

"బాగుంది—"

"అదివాళ్ల సరదా —దీనికితోడు ఆనల్ల మచ్చలకుక్క — ఆజోళ్లవరికీ — ఆతోళ్ల వాసనకీ చేరుతుంది—వాడు తిని పారవేసిన రొట్టెముక్క దానికియ్యెర".

"ఇవన్నీ మీరు చాలాజాగ్రత్తగా కనిపెట్టారే?"

"ఏమి జరుగుతూవున్నా అచెట్టు నిశ్చలంగా వుయిస్తూ చూస్తూవుంటుంది."

"వాడింతకీ ఇవ్వడే మయ్యాడు?—చెట్టు చాలా చిన్నబోయినట్టుగా వుంజె!"

"మనం భోజనం చేసికచ్చాకనా? వంటనే మీరు ఆఫీసుకు వెళ్లారా? నేను నిద్ర పోవాలని ప్రక్కవేసి ప్రథమ సన్నాహంగా ఒక ప్రాతవల తిరుగవేస్తున్నాను. గదిలో ఇంతట్లో తలుపు చప్పుడయింజె".

"జోళ్లవాడు వచ్చాడా? అపుడు?"

"ఆఁ! వాడే! జోళ్ల కుట్టి ముందు పెట్టాడు. జాగ్రత్తగా పరీక్షచేసి డబ్బు తర్వాత యిస్తానని చెప్పాను."

"మీదగ్గర చిల్లరలేకపోయిందా?"

"లేదు. రూపాయయివ్వండి చిల్లరయిస్తాను అని జేబులో మూటవిప్పాను, అయిదణాల నుక్కొనివుంది, వాడిదగ్గర నీదగ్గరలేదు తర్వాత యిస్తానులే-ఒకక్షణం ఉండిరా అని చెప్పాను. వాడి ముఖం యింతచేసుకున్నాడు. రూపాయ జేబులోపడుతుందని గంటనించి వాడుకంటూవున్న కలలు ఆఖరైపోయాయి. తిరిగి చెట్టుక్రిందికి వెళ్లిపోయాడు. నేనూతలుపులు వేసుకున్నాను. ప్రక్కయింటివాళ్ల కిటికీతలుపులు మూతపడ్డాయి. ఎదిరింటి వీధి గుమ్మంవేసుకున్నారు".

"వీళ్లంతా ఈచిత్రం చూస్తున్నారా?"

"మరే నేను హిందుస్థానీ నూటలూడటం నూ "పడ్లోసీ" స్త్రీలకి వేరుకగావుంటుంది లెండి"

"అవును. మనకి వచ్చీరాని భాషమరి"

"మళ్లాకొంత సేపటికి గోలవినపడింది. ఒకయినుప గొంతుకు హిట్లరు కంఠంతో గర్జిస్తోంది. చెట్టుక్రింద జోళ్లవాడు చేతులు జోడించుకుని గడగడలాడి పోతున్నాడు."

"అదేమిటి? ఎవ్వడా హిట్లరు?"

"పాపం—ఆజోళ్లవాడి మీద చూపిస్తున్నాడు. ఆపోలీసు జవాను అధికారమదం"

"ఎందుకు? ఏంచేశాడు?"

"ఏమీ చెయ్యలేదు. తుణంలో-చెట్టుక్రింద నీదుకాణం ఎత్తిపారవేస్తావా-నిన్ను స్టేషన్‌కి తీసుకు వెళ్లిపోనా అని గదమాయించాడు ఆపోలీసు కాన్‌స్టబిల్."

"ముచ్చేవాలా ఏమన్నాడు?"

"ఏమంటాడు? బాబూకుమించండి ఈ రోడ్డు ప్రక్కచెప్పులుకుట్టు కుంటున్నాను. రోజుకి నాలుగు పైసాలు వస్తున్నాయి. కుమించండి అని కడుపుకాళ్లూ పట్టుకొని బ్రతిమాలాడాను.

పో—వెధవా అని పోలీసు అతన్ని చెడామడాతిట్టాడు. లాఠీతో చెప్పలు చెల్లాచెదరుచేశాడు. తోళ్లుపరుగు చెయ్యడానికి నీళ్లుపెట్టివుంచిన పిడుతబ్రద్దలు కొట్టాడు. హుక్కాగొట్టం ఊడ బెరికాడు. నానాబీభత్సాలూ చేశాడు."

"ఎందుకంత కోపం? — ఏమిచేశాడని పాపం?"

"ఆచుట్టుప్రక్కలవాళ్లు కుమించమంటే వీడు దొంగవెధవ యీఊళ్లో యింట్లోబల్లలు నగలు దొంగతిప్పాడు. బడాచోరీ బద్మాష్! అని దుర్భాషలాడాడు."

"ఏమయింది తర్వాత?"

"పాపం వాడు తనతోలుసంచిలో అన్ని జోళ్లూ పెట్టాడు. అన్నీ సర్దుకుని - ఆహుక్కా గొట్టంలో నిప్పుచేసి ఆఖరి పీల్పు పీల్చాడు.

వాడిస్నేహితుడు—జమేదార్ ఆఖరి దమ్ము పీల్చుకున్నాడు— ఆహుక్కా"

"మన అర్ధరూపాయ వదిలేశాడా యేమిటి యింతకీన్నీ—పాపం?"

"లేదు.ఆతిదీంగావచ్చి వాడగ్గర చెప్పుకున్నాడు. వాడిని పొమ్మనడానికి. పోలీసుకి అధికారంలేదని చెప్పాను. సర్కార్ హుకుమ్ బాబుజీ! అని ముచ్చేవాలా మొత్తుకున్నాడు."

"ఇంతకీ కారణం ఏమంటాడు?"

"ఆ పోలీసు ఒకజోడు మరామ్మతు చెయ్యమని యిచ్చాడట. ఆదిపరిగా చెయ్యలేదట. మళ్లీ పోతే - బాగాకుట్టియిస్తాను ఇవ్వండి అని అడిగాడుట జోళ్లవాడు"

"అది పొరపాటే!—మరి"

"పొరపాటేమిటి—తేరగా చేసెండి కాకుండా—

ఈపని అంతా చెట్టి చాకిరీయే.

ఊరికే పోలీసువాడనే భయంకొద్దీ ముఫత్ గాజోళ్లు మరామ్మతు చేసియిచ్చేవాడట."

"ఇస్తూవుంటే కోపం యెందుకు పోలీసుకి?"

"పోలీసు జోళ్లు గట్టిచర్మంతో వుంటాయికదా!

ఒకసారిపోతే వాటిని అతకడానికి తగిన దిట్టమైన చర్మం యీ పేదవాళ్లదగ్గర ఎక్కడుంది!!—దానితో వాణ్ణి సాధిస్తే యేం ప్రయోజనం—?"

"నిజమే పాపం—"

"ఆఖరికి ముచ్చేవాలాకి అర్ధరూపాయ చేతులో పెట్టగానే సంచీ — పెట్టే చంకను వేసుకుని వోయాడు చుట్టుప్రక్కల ఇళ్లవాళ్ల పిల్లలుకూడా చూచినవ్వుకున్నారు"

"మీప్రక్కయింటి కిటికీలో వాళ్లో!"

"వాళ్లున్నూ—జాలిగా కొంచెం చల్లగా కిటికీ తలుపులు మూసుకున్నారు."

"ఆ నల్లకుక్కో?"

"అది నేల వాసన చూస్తూ నిర్వేదంతో పోయింది"

"పోలీసువాడు?"

"పోలీసువాడి అధికారం అతని అడుగుల చప్పుడు చూపిస్తే - ఆ అధికారంలో ఆధిక్యం — ఆతని జోడునోరు విప్పి ఎకతాళిచేసింది"

ఆ చెటుమాత్రం - చిన్నబోయినా కాని చిరునవ్వులో గోడ్డుప్రక్క క్రీనీడని పరామర్శిస్తోంది"

"ఆపిల్లనాడేమిటి మిమ్మల్ని అడుగుతున్నాడు?"

"ఇందాక గోడ్డులో ఎవ్వర్ని తీసుకొని వెళ్లారని?"

"మీరేమని చెప్పారు?"

"ముచ్చేవాలా అని అన్నాను."

"కాదని పిల్లవాడంటాడే?"

"అదే సమయంలో ఒక శవంకూడా గోడ్డుమీద నించిపోయింది లెండి. అది ఏమిటో తెలుసుకోవాలని పిల్లవాడి కుతూహలం."

"ఓహో- పాపం- ముచ్చేవాలాకూడా శవంతోటే సమానం అయ్యాడు."

"వాడికంటే శవమే నయం-దాని కింకబ్రదుకు సమస్య లేదు. ఊరేగింపుతో-బోయీలతో సురక్షితమైన ప్రదేశానికి తీసుకెళ్లారు. శాశ్వత శాంతి. పిల్చలమైన నిశ్చింత. చాలు ఆముచ్చేవాలాకి గమ్యస్థానం లేదు- అనాథ- ఏకాకి- జీవనమిష్య ఎదుర్కొవాలి. చూడండి మన రక్షకభటుల రక్షణ.

డాక్టర్ వాలస్ వైద్యపరిశోధన

శ్రీ జి. సత్యనారాయణ

ఎంత నేదాంతులైనా, వేళకు వెనక్కు తీస్తారు. ఇప్పటి మన సంస్కర్తలతీరు చూడరాదూ?" అన్నాడు వెంకట్రావు, ఏకో కబుర్ల సందర్భంలో; గోదావరిగట్టున కూర్చున్నాం అందరం చల్లగాలికి.

"అల్లా అందరి సెత్తినా గుద్దెయ్యకు. కార్యశూరులు లేకుంటే ప్రపంచం ఈస్థితికి వచ్చిఉండేదు. లూయీపాశ్చర్, ఫ్లారెన్స్ నైటింగేల్,..." అని ఇంకా లిస్టు చిప్పుతున్నా.

"నీకు పాశ్చాత్యులేగాని మనవాళ్లెవరూ కారకరు. రామమోహన్‌రాయి మొదలైన ప్రముఖు ల్లేరూ?" అన్నాడు సూరి.

"వారు గొప్పవారు కాదనటంలేదు. అయితే నేను చెప్పేవారు ఒక దేశానికిగాని ఒక సంస్థకు గాని జీవితమర్పించినవాళ్లు కారు. విశ్వమానవకల్యాణానికి ప్రాణాలర్పించిన ధీరులు, స్వార్థం తృణప్రాయంగా గణించి..."

వెంకట్రావు అడ్డుతగిలేడు.

"స్వార్థంలేని మానవసేవ సాహిత్యంలోనే గాని దైనందినజీవితంలో వుండనే వుండదు. ఎవరకి ఏకోవిధంగా తనకి లాభంచేటట్టయితేనే ఎవడైనా 'మానవసేవ' అంటూ ఉరుకుతా డుకో. అసలుసేవకంటె అంగుళోవుండే పబ్లిసిటీకోసం, పాప్యులర్ హీరోయిజమ్ కోసం పడేప్రాకులాట ఎక్కువరాభాయీ!"

"పొరపాటుపడుతున్నావు. మనచుట్టూ కొత్తకొత్తదింత లెన్నో చూస్తున్నాం. ప్రతిదినమూ, విజ్ఞానవృక్షం కొమ్మలు చిలవలు పలవలు పెంచేస్తోంది. ప్రతివిషయానికీ, బాగా దోవాదమిచ్చిన నాడిపేరే వస్తెకెక్కుతోందిగాని, ఆదిలో దానికోసం ప్రాణా లర్పించినవాడిపేరైనా ఎవ్వరూ తలపెట్టరు. మోటారుకారనగానే హార్డ్సుపేరు చట్టున స్ఫురిస్తుందిగాని, అతనికి పూర్వం అయస్కాంతనిర్మాణానికి పునాదులు వేసినవారిపేర్లైనా మనకు తెలీవు. అయితే, ఆపునాదులు వేసినవారైనా తమ పేరు వ్యాపించాలనే కోర్కెతో పని చెయ్యలేదు. అంచేత వారలూ అజ్ఞాతంలో వుండిపోయారు.

"ఉదాహరణకి డాక్టర్ వాలస్ జీవితం తీసుకో.....

డాక్టర్ వాలస్ 19వ శతాబ్దంలోని వాడు. ఊపిరితిత్తులసంబంధమైన వ్యాధులలో నైపుణ్యం సంపాదించుకున్నవాడు; అనికిత్సలలో ఎన్నో ప్రయోగాలు (experiments) చేస్తూండేవాడు. అయితే ఒక్క దమ్మిడీ లాభడి వుండేదికాదు. ఆ రోజుల్లో లండన్‌లో యే జమీన్‌దారిణీ ప్రాపో కోరికిన వైద్యుడికే ఆదృష్టం. వాలస్ తన జీవితాన్ని పేదలసేవకే అంకితంచేసి, వారికి ఉచితంగా చికిత్సచేస్తూ, తనప్రాణాలు నిలుపుకోనేందుకు తగినంత మాత్రం సంపాదించుకొనేవాడు. పగలంతా ఇంటింటికీ తిరగటం, రాత్రి రెండు మూడు గంటలవరకూ తన ప్రయోగశాలలో గడపటం. అమృతహస్తుడని పేరులంచిలో అతనికి పేరుపడింది.

ఇల్లాగ కొన్ని సంవత్సరాలు గడిచేయి. ఒకనాడు ప్రొద్దుటే బట్టలు వేసుకొని పైకి బయలుదేరటానికి సిద్ధంగా ఉన్నాడు వాలస్; ఆసమయానికి ఒక వింతవ్యక్తి తనగదిలోకి ప్రవేశించాడు. అతడు 'మనిషి' అనటానికి వీలులేకుండా వున్నాడు; మనవాళ్లు 'వొళ్ళుమ్మా, చర్మమూ' అంటారు చూశావూ, సరిగ్గా అదేమచ్చు! అతడు కడితే ఎముకలు టకటకలాడేవి. ఏఘడియకు కునిశేస్తాడో అనిపించేది. అన్నిటికీ తోడు- ఆపరిమితమైన దగ్గు—ఒకసారి మొదలెడితే పడేసే నిముషాలు అలా దగ్గుతూండేవాడు.

ఆతణ్ణి చూడగానే వాలస్ సాయంచేసి పరుపుమీద కూర్చోబెట్టాడు, కొంచెం బ్రాందీ పట్టి:

"ఎవరుమీరు? ఏంకావాలి?" అన్నాడు.

ఆతడు దగ్గు సమాళించుకొని, అతి నీరసంగా "ఈ...దగ్గు...నాలుగుసంవత్సరాల...నుంచి...పీల్చి చేస్తోంది...దేశంలో...ఉన్న...ప్రతిడాక్టర్నీ...చూశా...లాభం లేక...పోయింది...మానాఖరు...మీ సరించి...చెబితే...వచ్చాను ..." అని మళ్లీ దగ్గటం ప్రారంభించాడు.

వాలస్ వెంటనే స్టెతోస్కోపుతీసి పరీక్ష సాగించాడు.

తదేకదీక్షగా రెండుగంటలు పరీక్షచేసి, చెవివిరిచి:

"లాభం లేదు. ఇంకొకసెల గడపటం కష్టం!"అన్నాడు.

రోగి నిస్పృహతో మూలిగేడు. అతడి ఆవేదనంతా కళ్లల్లో ప్రజ్వరిల్లసాగింది:

"డాక్టరు...గారూ ! ... నిన్నటి ... వరకూ... నావైద్యుడు...భరోసా...ఇస్తూనే...వచ్చేడు...మీ చేత్తో...ఏదో...ఒకమం దివ్వండి...అంతే...చాలు..."

"ఇవ్వటానికి నాఅభ్యంతరంయేమీలేదు. మీరు చాలా ప్రమాదావస్థలో వున్నారు. ఇది క్షయవ్యాధి. చాలా విషమావస్థకు ముదిరిపోయింది. ఇప్పుడిక భగవంతుడు తప్ప మిమ్మల్ని ఎవరూ రక్షించలేరు. మరి మీ డాక్టరెలా భరోసా చెప్పాడో తెలీదు. అయినా మీకు ధైర్యం కలుగుతుందంటే మందుకు చీటీ రాసియిస్తాను" అని చీటీరాసి రోగిచేతిలో పెట్టాడు వాలస్.

రోగి నిరాశతో మెల్లగా లేచి, ఆచీటీ అతికష్టంమీద జేబులో పెట్టుకొనిలేచాడు. డాక్టరువైపు తీక్షణంగా చూసి: "మీ ఫీజు" అని అయిదురుపాండ్లనోటు తీశాడు పైకి.

డాక్టర్ వాలస్ ఆటు చూడకుండానే చేతులు కడుక్కొంటూ : "రెండుషిల్లింగులు" అన్నాడు.

"ఇదిగో" అని రోగి ఆనోటు బల్లమీద పెట్టి గుమ్మంవైపు తిరిగాడు.

వాలస్ చేతులు తుడుచుకొంటూ వెనక్కు తిరిగి బల్లమీదనున్న ఆనోటు చూసి ఆశ్చర్యంతో "మీరు చాలా ధనవంతుల్లా కనబడుతున్నారు!" అన్నాడు.

రోగి గుమ్మానికి చెయ్యి ఆనుకొని "కోటీశ్వరుణ్ణి, మహాప్రభో, కోటీశ్వరుణ్ణి!" అన్నాడు అంతడబ్బూ తన ఆరోగ్యానికి తృణప్రాయం అన్నట్టు. అని వెనక్కు తిరిగి గుమ్మం దాటబోతున్నాడు.

"ఉండండి!"

ఛరుక్కుమని కొరడాతో కొట్టినట్టు ఆజ్ఞ వినిపించగానే రోగి ఎక్కడివాడక్కడ నిలబడిపోయాడు.

వాలస్ అతడిదగ్గరకు వెళ్లి, అతడిభుజం మీద చెయ్యివేసి నెమ్మదిగా "ఇకమీకీవనంతో నిమిత్తంలేదు. జీవితంమీద ఆశకూడా లేదు. అటువంటప్పుడు మీరెక్కడ, ఎవరిస్థుల్లో మరణించినా లెఖ్ఖలోకి రాదుకదా! అన్నట్టు మీకు భార్యాపిల్లలూ వున్నారా?" అన్నాడు.

"ఏకాకిని..." అన్నాడు రోగి.

"అయితే నే చెప్పేది విని తరవాత మీ యిష్టంవచ్చినట్టు చెయ్యండి. దీనివల్ల అట్టే లాభం వుంటుందని నాకూ నమ్మకంచాలదు; అయినా ప్రయత్నం చెయ్యడంవల్ల నష్టమే మీ లేదు. వెంటనే ఫ్రాన్సుదేశం వెళ్లిపొండి; అక్కడదక్షిణ తీరాన విజాయర్స్ గ్రామం వున్నది. అచ్చటి బావుల్లో పెరిగేనాచు సంపాదించండి. మీ కదే తిండి. ఆ బావుల్లో నీరే త్రాగేగుడు. ఆనాచుతోనూ, ఆనీటితోనూ క్షుత్పిపాసలణచుకోవాలి. అల్లాగ ఆరు నెలలు పథ్యం నడపాలి; కఠిన పథ్యంచెయ్యాలి: మరేదీ తినడంగాని త్రాగటంకాని పనికిరాదు! ఆరు నెలలదాకా మీరుబ్రతికివుంటే అప్పుడు నాదగ్గరకు రండి మళ్లీ! సెలవు!!" అని వాలస్ అతణ్ణి నెమ్మదిగా కారుదగ్గరకు దిగబెట్టేశాడు.....

• రెండు మూడు నెలలు గడిచిపోయేయి. మళ్లా వాలస్‌కు ఆరోగ్యసంగతి తెలియనే లేదు. అతడు బ్రతికివున్నాడో లేదోకూడా వార్తలేదు. క్రమంగా అతడిరాబడి కూడా తగ్గిపోయింది. అప్పులవాండ్ల బాధ ఎక్కువ కాసాగింది. ఇప్పుడు ప్రయోగశాల విడిచి అతడు పైకి రావడమేలేదు వరసగా నాలుగేసి రోజులు పస్తుండడం అతనికి కలవాటైపోయింది. ఇల్లా ఆరు నెలలు గడిచిపోయాయి.

ఒకనాడు ప్రొద్దుట తలుపులు బిగించుకొని ప్రయోగశాలలో మూసున్నాడు డా॥ వాలస్. నాటికి భోజనంచేసి మూడురోజులైంది. అయినా బాహ్యప్రపంచం దృష్టిలేకుండా, ఆ గాజుబుడ్లలోని ద్రావకాలలో మార్పులు చూస్తున్నాడు—లోభివాడు బంగారాన్ని చూసేట్టు.

పైన దబదబ తలుపు చప్పుడైంది. విసుక్కొంటూ వాలస్ వెళ్లి తలుపుతీశాడు ఎదురుగా ఆరడుగుల పహిల్వాన్ నుంచున్నాడు. అతడిశరీరం జీవశక్తితో తొణికిసలాడిపోతోంది; ముఖాన చిరునవ్వు తాండవిస్తోంది.

వాలస్‌కంగారుగా "ఎవరు తమరు?దయచెయ్యండి" అని కుర్చీ చూపించాడు.

ఆ వ్యక్తి గట్టిగా నవ్వుతూ, వాలస్ రెండుభుజాలూ పట్టుకొని ఊపుతూ "మరిచిపోయారా? నేను మీ తుయరోగిని. విజాయర్స్‌లో ఆరు నెలలు నాచు తిని ఇవ్వాళే వచ్చాను!" అన్నాడు.

వాలస్‌కు మెరుపుకొట్టినట్టయింది. అసలు తను ఇచ్చిన సలహాలో తనకే నమ్మకం లేదావేళ. ఏదోవిధంగా రోగికి ధైర్యం కలుగుతుందని ఆ సలహా ఇచ్చాడు. ఆ నాచుతో తను ప్రయోగాలు చేస్తూన్నమాట నిజమే అయినా, అవి ఇంకా ఫలోన్ముఖం కాలేదు. ఇదేం వింతమార్పు, ఈరోగిలో!!

వాలస్ మాటాడలేదు. అతడుమాత్రం నవ్వుతూ "మీరు చాలా చిక్కిపోయేరు. ప్రయోగశాల జీవితం అనుకొంటా." అని చెక్కుపుస్తకం తీసి, లోపల ఒకటి వేసి, వాలస్‌వంక తిరిగి ప్రక్కన మీయిష్టంవచ్చినన్ని సున్నాలు వేసుకొని చెక్కు మార్చుకోండి" అని సంతకంపెట్టి ఇచ్చేడు.

వాలస్ ఆచెక్కువంక చూట్టంలేదు అతితీక్షణంగా ఎదురుగా వున్నకిటికీలోకి చూస్తున్నాడు. ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. కాని చెక్కుసంగతి విన్నాడు. ఆచెక్కు కొన్ని లక్షల పౌండ్లు లెస్తుంది తన పాదాలవద్దకు, తనొక గొప్ప ప్రయోగశాల నిర్మించుకోవచ్చు ... తన క్రింద అనేకులు జూనియర్లుగా చేరతారు... లండన్‌లోని జమీన్‌దారిణు లంతా తన చుట్టూ తిరుగుతుంటారు...తనకు ప్రయోగశాలకు పోయేందుకూడా దాతీరుబడి కలగదు. ఈలోపున లక్షోపలక్షల్ని క్షయవ్యాధి మింగేస్తుంది...

ఆవ్యక్తి మళ్లీ అందుకొన్నాడు: "మీరు మొహమాటం పడుతూన్నట్టుంది. నాకు డబ్బంటే కాతరీ లేదు. మీరెంత కోరినా-పుచ్చుకొన్నా—నాకు నష్టంలేదు. తరగని పాత ర్లున్నాయి నాకు"

డాక్టర్ వాలస్ నిశ్చలంగా "మీరొక్కసారి నాప్రయోగశాలలోకి దయచేస్తారా? అక్కడ సావకాశంగా మాటాడుకోవచ్చు! " అన్నాడు.

ఇద్దరూ ప్రయోగశాలలోకి వెళ్లగానే డాక్టరు తలుపు తాళంవేసి జేబులో పెట్టుకొన్నాడు. తిన్నగా అతిథిని తనబల్లదగ్గరకు తీసికెళ్లి కుర్చీలో కూచోబెట్టి తన డ్రాయరు తీశాడు. అందులోంచి చిన్నరివాల్వరు పైకి తీసి అవ్యక్తికణతకు గురిపెట్టి "కుమించాలి!" అని మీటనొక్కేడు. "ఛాం...!" ఆకోటీశ్వరుడిబుర్ర ప్రక్క కొరిగింది.

అతితొందరగా వాలస్ అతణ్ణి శవదీసి బల్లమీద వెల్లకిలా పడుకోబెట్టి గుండె చీరేడు. రెండుకుణాల్లో ఊపిరితిత్తులు పైకి తీసి తిన్నగా పోయి మైక్రోస్కోపుక్రింద పెట్టి పరీక్షచేస్తూ ప్రక్కన పుస్తకంమీద నోట్సు రాస్తున్నాడు.

పైన తలుపుచప్పుడు: "డాక్టర్ వాలస్! నేను పోలీస్! సాగ్జంటును! ఏమిటా రివాల్వరు చప్పుడు? తలుపుతీస్తారా?"

వాలస్ నిశ్చలంగా "అయిపోయింది సార్జంట్! ఒక్కనిముషం ఆగాలి!" అని ఆ ఊపిరితిత్తులను గబగబ అనేక ద్రావకాలోకి మార్చి నోట్సు రాసి, ఒక ఆరగంట అయాక తలుపు తీశాడు.

సార్జంటంతా గ్రహించాడు. "డాక్టర్ వాలస్! ఈయన్ను హత్యచేసిన నేరంక్రింద రాణీపేర నిన్ను బైండుచేస్తున్నాను."

వాలస్‌చేతికి ఆరదండాలు పడ్డాయి. విచారణ జరిగింది. ఉరిశిక్ష చెప్పారు.

ఆఖరుకోరిక కోరుకోమన్నారు వాలస్‌ను. అతడు చిరునవ్వుతో జేబులోంచి ఒక చిన్నకాగితముక్క తీసి"ఇది రాయల్ మెడికల్ కాన్సిలుకు (వైద్యసంఘం) అందచెయ్యండి" అని ఉరికంబమెక్కాడు.

తరవాత మెడికల్ కాన్సిల్‌వారు డాక్టర్ వాలస్ క్షయరోగానికి కనిపెట్టిన చికిత్సను చాలా ప్రశంసించారు. "విజాయర్స్‌లోని నాచు — ఊపిరితిత్తులపై దాని గుణములు" అను వ్యాసం వాలస్ పేర ప్రచురింపబడ్డది.

* * *

"ఈవాలస్ ఎవరోకూడా మనకు తెలీదు. కాని అతడు చేసిననేవ తక్కువైందంటామా? ఇల్లాంటి అజ్ఞాతవీరులు ప్రపంచంలో ఎంతమంది పుట్టి పెరుగుతున్నారో!" అన్నాను.

జండు

బాలామృతం

బలహీనమైన బిడ్డలకు పుష్టియును, బలమును ఆరోగ్యమునిచ్చును.

ధర బుడ్డి 1 కి రు 0-12-0

క్యాటలాగుకావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసురాజధాని ఏజంట్లు:—

దామోదర్ అండు కంపెనీ,

113 సైనప్పనాయకన్‌వీధి, మదరాసు.

జండు కంపెనిఔషధములన్నియు, ఎల్లచోట్లయందు జండు ఏజెంట్లవద్దనే దొరుకును.

మా సింహము మార్కు

బూట్ పాలిష్

వాడుడు.

దగ్గు, పడిసెము, గొంతునొప్పి మున్నగు బాధలను నిర్మూలించి రొమ్మును, ఊపిరితిత్తులను కాపాడుటకు జామా ఆయిల్ దివ్యౌషధము

లక్ష్మీ బ్రాండు

(రిజిస్టర్డు)

భామా అయిల్

అన్ని నొప్పులను శీఘ్రముగ పోగొట్టును

అమర్‌చంద్ శోభాచంద్, P. T. Madra

ప్రకటన

మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్స్,

రాజమండ్రి (M. S. M. Ry.)

తూర్పు గోదావరిజిల్లా.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు

గ్యారంటీ చికిత్స : క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప